విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 18 జనవరి 2024 8 పేజీలు

సీఎంను కలిసిన బాలినేని

- ఒంగోలులో ఇంటి స్థలాల కోసం 21.43 కోట్లు మంజూరు!
- బాలినేని పోటీపై చర్చ
- జిల్లా రాజకీయాలపై చర్చించిన సీఎం
- అనంతరం విజయసాయిరెడ్డిని కలిసిన బాలినేని కుమారుడు ప్రణీత్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వైసీపీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని బుధవారం సాయంత్రం తాడేపల్లిలో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తన కుమారుడు ప్రణీత్‌రెడ్డి కలిశారు. గత కొంతకాలంగా బాలినేని వైసీపీ తీసుకుంటున్న నిర్ణయాల పట్ల అసంతృప్తిగా ఉన్న విషయం విధితమే. గత వారంలో ముఖ్యమంత్రిని కలిసేందుకు మూడు రోజుల పాటు ప్రయత్నం చేసినప్పటికీ అపాయింట్‌మెంట్ దొరకక పోవడంతో నిరాశతో హైదరాబాదు తిరిగి వెళ్లిపోయారు. గత మూడు రోజులుగా సంక్రాంతి పండుగ హడావుడిలో అందరూ ఉన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సీఎం జగన్మోహన్‌రెడ్డిని కలవాలని సీఎంఓ నుంచి బాలినేనికి సమాచారం రావడంతో హుటాహుటిన హైదరాబాదు నుంచి తాడేపల్లికి చేరుకున్నారు. సాయంత్రం సీఎంతో బేటీ అయ్యారు. బాలినేని ముందుగానే చెప్పినట్లు ఒంగోలులో 25 వేల మంది పేదలకు నివేశన స్థలాలు ఇచ్చేందుకు అందుకు సంబంధించిన నిధులను మంజూరు చేయాలని అదే విధంగా ఒంగోలు పార్లమెంట్ స్థానం నుంచి మాగుంట శ్రీనివాసరెడ్డికి మరోసారి అవకాశం కల్పించాలని గతంలో సీఎం దృష్టికి తీసుకెళ్లిన విషయం విదితమే. అదే విధంగా జిల్లాలో గిద్దలూరు, మార్కాపురం మరికొన్ని నియోజకవర్గాల్లో తాను ప్రతిపాదించిన వారికి టిక్కెట్లు ఇవ్వాలని సూచించారు. బాలినేని. అయితే వాటికి భిన్నంగా ముఖ్యమంత్రి జగన్ మాగుంట శ్రీనివాసరెడ్డికి ఎంపీ టిక్కెట్టు ఇచ్చే అవకాశం ఈసారి లేదని తేల్చి చెప్పిన విషయం విదితమే. బాలినేనికి సంబంధం లేకుండానే యర్రగొండపాలెం, కొండేపి, సంతనూతలపాడు నియోజకవర్గాలకు అభ్యర్థులను జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. దీంతో పూర్తి అసంతృప్తితో ఉన్న బాలినేని అలకబూని హైదరాబాదు వెళ్లారు. ఇటీవల జరిగిన సంతనూతలపాడు, కొండేపి అభ్యర్థుల పరిచయ కార్యక్రమానికి కూడా బాలినేని గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో వైసీపీ అధిష్టానం మరోమారు బాలినేనితో చర్చలు జరపాలని భావించింది. ఈ నేపథ్యంలో బాలినేని బుధవారం సీఎంతో బేటీ అయిన వెంటనే ఒంగోలులోనే 25 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు మొదటి విడతగా 21.43 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ జీవోను విడుదల చేశారు. మిగిలినవి విడతల వారీగా చెల్లిస్తామని చెప్పినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. సీఎంను కలిసిన అనంతరం బాలినేని ఎవరు ఫోన్‌చేసినా స్పందించలేదు. వెనువెంటనే తన కుమారుడు ప్రణీత్‌రెడ్డితో కలిసి విజయసాయిరెడ్డితో సమావేశం అయ్యారు. అయితే బాలినేని సీఎం దృష్టికి తీసుకెళ్లిన అంశాలపై ముఖ్యమంత్రి ఎలా స్పందించారనేది ప్రశ్నార్థకంగా ఉన్నప్పటికీ వెంటనే విజయసాయిరెడ్డిని కలవమని సీఎంను అదేశించగా ఆ మేరకు విజయసాయిరెడ్డిని కలవడం వెనుక ఆంతర్యం ఏమిటని చర్చ జరుగుతుంది. ఒంగోలు ఇళ్ల స్థలాలకు డబ్బులు మంజూరు చేయడంతో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మరోమారు ఒంగోలు మిగతా 2 లో ...

'కరణం'ను కలిసిన మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : చీరాల శాసనసభ్యులు కరణం బాలరామకృష్ణమూర్తి నివాసంలో కరణం బలరాంని, యువ నాయకులు కరణం వెంకటేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి అడిగి తెలుసుకున్నారు. జిల్లాకు సంబధించిన పలు రాజకీయాలు చర్చించారు. అనంతరం స్థానిక శ్రీరాం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మీడియా కెమెరామెన్ అసోసియేషన్ నాయకులు ఇఫ్తేకర్ బాషాను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాగుంట వెంట అయినాబత్తిన ఘనశ్యాం, తాతా ప్రసాద్, బెల్లం సత్యనారాయణ, గొర్రెపాటి శ్రీను పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ కాలమే

- కాంగ్రెస్‌తో వర్గాలకు సముచిత స్థానం
- జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ కాలమే అని ప్రజాలంతా కాంగ్రెస్ పార్టీ పాలన కోసం చూస్తున్నారని పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు తెలిపారు. పట్టణంలోని కాపు కళ్యాణ మండపంలో బుధవారం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులతో సమావేశం నిర్వహించారు. గంటా అంజిబాబు మాట్లాడుతూ ప్రజా రంజకమైన పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో అన్నీ వర్గాలకు సముచిత మిగతా 2 లో ...

కనిగిరి వైసీపీ అభ్యర్థిగా కదిరి బాబురావు?

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటి వరకు కనిగిరి నుంచి మరోసారి బుర్ర మధుసూదన్ యాదవ్‌కే టిక్కెట్టు ఇస్తారని అందరూ భావించారు. అయితే ఈసారి కనిగిరి నుంచి వైసీపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావును రంగంలోకి దించేందుకు వైసీపీ అధిష్టానం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. బుధవారం సీఎంను కలిసిన బాలినేని శ్రీనివాసరెడ్డి వెంట కదిరి బాబురావు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. గత కొంతకాలంగా కదిరి బాబురావు కనిగిరి టిక్కెట్టు కోసం తీవ్రస్థాయిలో తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వైసీపీలో ముఖ్యనేతల్లో ఒకరైన బొత్ససత్యనారాయణకు కదిరి బాబురావు దగ్గర బంధువు. దీంతో బొత్స సత్యనారాయణ నుండి కూడా వైసీపీని ఒప్పించుకొని కనిగిరి మిగతా 2 లో ...

చంద్రబాబుతోనే సుపరిపాలన

ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర - బాపట్ల : టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ అన్నారు. నియోజకవర్గంలోని కూచినపూడిలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమనికి హాజరైన ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్‌కు గ్రామస్తులు, మహిళలు, పార్టీ శ్రేణులు హారతులు ఇస్తూ, మేళతాళాలతో పెద్దఎత్తున స్వాగతం పలికారు. జై అనగాని అని, రేపల్లె గడ్డ, అనగాని అడ్డా అని, కాబోయే మంత్రి అనగాని అంటూ నినాదాలు చేశారు. పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో టీడీపీ జనసేన కూటమికి ప్రజల నుండి పెద్దఎత్తున ఆదరరణ లభిస్తున్నదని చెప్పారు. అందుకు నిదర్శనం ప్రతి గ్రామం నుండి యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని వివరించారు. వైసీపీ పాలనలో అవినీతి అక్రమాలు పెరిగిపోయాయని, రాష్ట్రంలో కొనసాగుతున్న మిగతా 2 లో ...

22న ఓటర్ల తుది జాబితా విడుదల

కలెక్టర్ రంజిత్‌బాషా

విశాలాంధ్ర - బాపట్ల : ఓటర్ల తుది జాబితా విడుదలకు యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని ఆయన చాంబర్‌లో ప్రత్యేక సమావేశం జరిగింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 22వ తేదీన ఓటర్ల జాబితా విడుదల చేస్తామన్నారు. ఇందుకోసం అన్ని నియోజకవర్గాలలో వచ్చిన 2,06,672 దరఖాస్తులను పరిశీలించామన్నారు. 1,69,644 దరఖాస్తులను విచారించామన్నారు. 30,699 దరఖాస్తులను తిరస్కరించామన్నారు. మిగిలిన 6,329 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. నూతన ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, సవరణల కొరకు వచ్చిన దరఖాస్తులను అత్యంత పారదర్శకతతో పరిశీలిస్తున్నామన్నారు. అలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సార్వత్రిక ఎన్నికలు త్వరలో రానున్న నేపథ్యంలో ఓటర్ల జాబితా సమర్థంగా మిగతా 2 లో ...

22న ఓటర్ల తుది జాబితా విడుదల

(మొదటిపేజీతరువాయి)

రూపొందిస్తున్నామన్నారు. నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కొనసాగుతుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా దివ్యాంగులు, వృద్ధుల కొరకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ర్యాంపులు నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం 25 ర్యాంపులు నిర్మించాల్సి ఉందని, త్వరలో పూర్తికానున్నయని వివరించారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని విచారిస్తున్నామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణకాంత్, బిజెపి నాయకులు రామకృష్ణ, బి.ఎస్.పి నాయకులు కోటేశ్వరరావు, సిపిఎం నాయకులు ఎన్ కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవి, వైసిపి నాయకులు ఐ.మాల్యాద్రి, టిడిపి నాయకులు గౌస్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకుల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

ఈ నెల 26వ తేదీన జిల్లాలో గణతంత్ర దినోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేటేలోని స్పందన హాల్‌లో గణతంత్ర దినోత్సవ ఉత్సవాలను నిర్వహించడానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 26వ తేదీ ఉదయం 9 గంటలకు బాపట్ల పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో అవసరమైన ఏర్పాట్లు చూడాలని అదనపు ఎస్పి మహేష్‌కు కలెక్టర్ చెప్పారు. అలాగే పోలీస్ పెరేడ్ గ్రౌండ్ , కలెక్టరేట్లో సుందరీకరణ పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేసే స్టాల్స్‌ను , శకటాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో విశిష్ట సేవలందించిన అధికారులకు, ఉద్యోగులకు సేవా పథకాలు, అవార్డులు ప్రధాన చేయడం జరుగుతుందన్నారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవిన్యూ అధికారి పి. వెంకటరమణ, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. కృష్ణ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్‌రావు, గృహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు, మత్స్యశాఖ జేడీ సురేష్ ,పౌరసరఫరాల శాఖ డివిఎస్ఓ విలియమ్స్, డిఎం శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సుపరిపాలన

(మొదటిపేజీ తరువాయి)

రాక్షస పాలనతో ప్రజలు విరక్తి చెందారని చెప్పారు. వైసీపీ పాలనలో అభివృద్ధిలో రాష్ట్రం మూడు దశాబ్దాలు వెనక్కు వెళ్లిందన్నారు. భావితరాల భవిష్యత్తును కాపాడాలనే ఆశయంతో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సమిష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమం ప్రధాన అజెండాగా ప్రజలకు సుపరిపాలన అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో అరాచక పాలనకు చమరగీతం పాడేందుకు టీడీపీ శ్రేణులు సైనికుల్లా పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అనగాని శివ ప్రసాద్ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, పంతాని మురళీధరరావు, పరిటాల యువసేన అధ్యక్షులు దండమూడి ధరణి కుమార్, వేమూరి అజయ్, ధర్మతేజ, సురేష్ పి. కుమార స్వామి పాల్గొన్నారు.

దర్శి నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- అందరూ నా కుటుంబ సభ్యులే
- అంబేద్కర్ సామాజిక శృతి వన ప్రారంభానికి తరలిరండి
- దర్శి వైసీపీ ఇన్‌చార్జ్ బూచేపల్లి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని దర్శి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి డాక్టర్ బుచేపల్లి శివప్రసాద రెడ్డి అన్నారు. గురువారం దర్శి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ముఖ్య నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద రెడ్డి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గం లో 2004నుండి మాకుటుంబానికి అవినాభావ సంబంధం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సర్వే ఆధారంగా టికెట్ల ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. దర్శి నియోజకవర్గంలో గ్రూపులు లేవు అందరం జగన్ మోహన్‌రెడ్డి అభిమానులమే నాకు అందరూ సమానమే మా కుటుంబంలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించరు జగన్ మోహన్‌రెడ్డికి మా కుటుంబం ఎప్పుడు రుణపడి ఉంటాము అన్నారు. మాతో గతంలో కలిసి పనిచేసిననాయకులకు జిల్లా పరిషత్ నిధుల నుండి పనులు ఇచ్చమని ఇప్పుడు మాతో కలిసి నడిచేవరికి కూడా అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.అనఉతరం మండలాలవారీగా కార్యకర్తలతో మాట్లాడారు.

శివప్రసాద్ రెడ్డిని మెజార్టీతో గెలిపించాలి - చైర్మన్ వెంకాయమ్మ

దర్శి నియోజకవర్గంలో 2004నుండి ప్రజాసేవలో ఉన్నామని శివప్రసాద్‌రెడ్డిని మంచి మెజార్టీ తో గెలిపించాలని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు.

అంబేద్కర్ స్మృతి వనానికి తరలిరండి

రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని సంక్షేమ పథకాలు ఎస్సి ఎస్టీ, బిసిలకు పెద్దపీట వేశారని అదే విధంగా విజయవాడ నడి బొడ్డున భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేసారని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలి రావాలని పిలుపు నిచ్చారు. అనంతరం వాల్ పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అయిదు మండలాల కన్వీనర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మార్టూరు సీఐకి తీవ్రగాయాలు

విశాలాంధ్ర - మార్టూరు : మార్టూరు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న అక్కేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. తిరుపతి వెళుతుండగా తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం గుర్రపుతోట గ్రామం వద్ద అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ప్రైవేటు బస్సు, కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మార్టూరు సీఐ ఆక్కేశ్వరరావు తీవ్రంగా గాయపడగా అతన్ని నెల్లూరు అపోలో హాస్పిటల్‌కు తరలించారు.

రాబోయేది కాంగ్రెస్ కాలమే..

(మొదటిపేజీ తరువాయి)

న్యాయం కలుగుతుందన్నారు. దేశంలోని పార్టీలు అన్నీ పారిశ్రామిక వేత్తలను నాయకులగా చేస్తే కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజా సేవకులను నాయకులుగా తీర్చిదిద్దిందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోనే కాంగ్రెస్ ఉందని కాంగ్రెస్ అనే పదం తీసేసిన మరో నిమిషంలోనే వైసీపీ అంతమవు తుందన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి తనయురాలు షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరటం శుభపరిణామం అన్నారు. ప్రజల వద్దకే పాలన అంటే ఎలా ఉంటుందో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చూడగలమన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజలను దోచుకునే పార్టీ కాదని ప్రజలకు సేవ చేసే పార్టీ అన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి ప్రధానమంత్రిగా రాహుల్‌గాంధీని ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో బాపట్ల పార్లమెంటు నుండి జెడి శీలంను గెలిపించ బోతున్నామని మనందరి కర్తవ్యం అన్నారు. రాష్ట్రంలో ప్రజారాంజకమైన పాలన అంటే అది కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇప్పుడున్న ప్రస్తుత పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారని ఎక్కడ చూసినా దాడులు,మానభంగాలు తప్ప ప్రజలకు అవసరమైన పాలన ఎవరు చేయడం లేదని ఆయన విమర్శించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ఏ కార్యకర్తను కూడా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎప్పటికీ మర్చిపోదన్నారు.

పార్టీ కోసం బాపట్ల జిల్లాలో ఉన్న ఆరు నియోజకవర్గాల కార్యకర్తలు నాయకులను అధిష్టానం ఎప్పుడూ గుర్తు పెట్టుకునే ఉంటుందని అంజిబాబు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీని ప్రజలు మర్చిపోయారని మోడీ ప్రభుత్వం అందర్నీ నమ్మిస్తున్నప్పటికీ ప్రతి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తుందన్న విషయాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని ప్రతిపక్షాలకు ధీటుగా ఆయన సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఐక్యత చూసి మిగతా పార్టీ లకు చెంపపెట్టులా ఉండాలని గంట అంజి బాబు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, పట్టణ అధ్యక్షుడు దొనేపూడి దేవరాజ్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు పఠాన్ రాజేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు డి.రాజా, రవి, శీలం సాగర్ పాల్గొన్నారు.

సీఎంను కలిసిన 'బాలినేని'

(మొదటిపేజీ తరువాయి)

నుంచి బాలినేని పోటీ చేసే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. దీంతో బాలినేని అభిమానుల్లో నూతనోత్సాహం మరలా మొదలైంది. బాలినేని ఒంగోలు నుంచి రంగంలోకి దిగే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఇక గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపిక కూడా బాలినేని శ్రీనివాసరెడ్డి నిర్ణయానికి అనుగుణంగా అధిష్ఠానం నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే కొండేపి, సంతనూతలపాడు, దరిశి, యర్రగొండపాలెం అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. మరో రెండు మూడు రోజుల్లో నాల్గవ జాబితా కూడా విడుదల చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో సీఎంతో బాలినేని బేటి ప్రాధాన్యతను సంతరించుకుంది. బాలినేని ఒంగోలు నుంచి పోటీ చేస్తే మార్కాపురం నుంచి జంకె వెంకటరెడ్డికి కనిగిరి నుంచి బుర్ర మధుసూదన్ యాదవ్‌కు అవకాశం లైన్ క్లియర్‌గా ఉన్నట్లు తెలుస్తుంది. గిద్దలూరు ఎవరన్నది ప్రశ్నార్థకంగా ఉంది. చివరకు మాగుంటకు టిక్కెట్టు ఇవ్వకపోయినా బాలినేని పోటీ చేస్తారా లేదా ముఖ్యమంత్రి చెప్పిన మాటలకనుగుణంగా ముందుకు సాగుతారా అనేది చర్చనీయాంశంగా మారింది.

కనిగిరి వైసీపీ అభ్యర్థిగా కదిరి బాబురావు?

(మొదటిపేజీ తరువాయి)

టిక్కెట్టును రాబట్టుకునేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా కదిరిబాబురావు వైపు మొగ్గు చూపిస్తున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో వైసీపీ అధిష్ఠానం కూడా కదిరి బాబురావుకే అవకాశం కల్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. వైసీపీ నేడో రేపో ప్రకటించే నాల్గవ జాబితాలో కదిరి బాబురావు పేరు ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

టీడీపీలో 40 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్ వద్ద ఉన్న టీడీపీ కార్యాలయం నందు బుధవారం కనిగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు నంసింహారెడ్డి ఆధ్వర్యంలో హను మంతునిపాడు మండల పరిధిలోని ఉన్న లింగంగుంట్ల గ్రామానికి చెందిన 40 కుటుంబాలకు తెలుగుదేశం పార్టీలోకీ చేరడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన టీడీపీలో చేరిన వారికి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి,గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, పెంచికల రామకృష్ణ,కోటపాటి రమేష్ రెడ్డి , తదితర నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు వెంకటేశ్వరరెడ్డి మృతి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నల్లగండ్ల గ్రామంలో బుధవారం గుంటక వెంకటేశ్వరరెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే కనిగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని గుంటక వెంకటేశ్వరరెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, పాల్గొన్నారు.

తారక రామారావు వర్ధంతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి , మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఉదయం గంటలకు టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావు 28వ వర్ధంతి హనుమంతునిపాడు మండల కేంద్రంలోని టీడీపీ జరుగుతుందని తెలిపారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలతో శ్రద్ధాంజలి కార్యక్రమం జరుగుతుందని కావున తెలుగుదేశం పార్టీ 23 పంచాయతీల గ్రామ పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గం రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జ్‌లు, తెలుగు మహిళా విభాగం, జనసేన నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు బాలకృష్ణ అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మరహరి నరసయ్య కోరారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థినులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కనిగిరి : ట్రిపుల్ ఐటీ చదువుతున్న విద్యార్థినులకు పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్ వలీ,రసూల్ బీ దంపతులు బుధవారం ఆర్థిక సహాయం చేశారు. కనిగిరి మండలం తాళ్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన దుర్గ, అంజలి ట్రిపుల్ ఐటీలో తృతీయ సంవత్సరం చదువుతుండగా గతంలో తాళ్లూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్య యులుగా చేసి పదవి విరమణ పొందిన మస్తాన్ వలీ విద్యార్థినిలకు ఆర్థిక సహాయం చేశారు. ప్రతి ఏడాది లాగే మూడో సంవత్సరం విద్యార్థినుల ఉన్నత చదువుకు చెరో పదివేల చొప్పున ఆర్థిక సాయం చేయడం ఆనందంగా ఉందని మస్తాన్ వలి దంపతులు తెలిపారు. ఇద్దరికి సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు ఆయన తెలిపారు. విద్యార్థి నిలు దుర్గ, అంజలి ప్రధానోపాధ్యాయులు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

నరేంద్ర వర్మతోనే మేమంతా..

విశాలాంధ్ర - బాపట్ల : నరేంద్రవర్మ మేమంతా మీ వెంటే ఉంటామని బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామానికి చెందిన యువత టీడీపీ ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మను బుధవారం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దృశాలువాతో పూలమాలలతో సన్మానించారు. అనంతరం యువత మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మీతో పాటు ఉంటామని ప్రతి గ్రామంలో పర్యటించి మీ గెలుపుకు కృషి చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. యువత భవిష్యత్తు రాష్ట్ర ప్రగతి ఉంటుందని మాకు నమ్మకం కలిగిందని మా పయనం మీ వెంటే ఉంటుందని వారు తెలిపారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

-ఏపీటీజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నప్ప

విశాలాంధ్ర-ఒంగోలు: రాష్ట్రంలో ఎయిడెడ్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ టీచర్స్ గిల్డ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నప్ప డిమాండ్ చేశారు. స్థానిక సెయింట్ థెరిసా పాఠశాల నందు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఓగిరాల వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర బాధ్యులు జిల్లా బాధ్యులు మహిళా ఉపాధ్యాయులు పాల్గొని పలు తీర్మానాలు ఆమోదించారు. ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయ , నాన్ టీచింగ్ సిబ్బందికి పదోన్నతుల అవకాశం కల్పించాలని, ప్రభుత్వంలో విలీనమైన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సర్వీస్ కేటాయించాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు రావలసిన అన్ని రకాల డిఏ, పిఆర్సి అరియర్స్ మండల విద్యాశాఖ అధికారులు కన్ఫర్మేషన్ చేయాలని, ఎయిడెడ్ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎన్ టీవీలను కేటాయించాలని, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే తెలుగు , హిందీ పిఈటిల వివరాలను పదోన్నతి కోసం ప్రభుత్వానికి పంపాలని, జీవో నెంబర్ 50 ప్రకారం ప్రభుత్వంలో విలీనమైన ఉపాధ్యాయులకు పిఎఫ్ అకౌంట్ ఓపెన్ చేయుటకు జిల్లా విద్యాశాఖ అధికారి జడ్పీ సీఈఓ కి ప్రొసీడింగ్ ఇవ్వాలని తీర్మానించారు. ఈ సమావేశంలో సంఘ అధ్యక్ష కార్యదర్శులు కే వెంకట్రావు ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో టీడీపీదే విజయం

గూడూరి ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రాబోయేది టీడీపీ ప్రభుత్వమే అని ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. బుధవారం మండలంలోని నల్లగుంట్ల, నల్లగుంట్ల చెంచ గిరిజన కొర్రపోలు గూడేలలో బుధవారం నియోజకవర్గ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ భవిష్యత్తు గ్యారెంటీ, బాబు బాబు ష్యూరిటీ అనే కార్యక్రమాన్ని, నల్లగుంట్ల టీడీపీ నాయకుడు శేఖర్ ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గూడలలో ఇంటింటికి తిరిగి టీడీపీ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. రాబోయే ఎన్నికలలో టీడీపీని గెలిపించాలని కోరారు. టిడిపి ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు సమక్షంలో వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరారు. అదేవిధంగా నల్లగుంట్ల గ్రామంలో పది కుటుంబాలు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ చేరాయి. అనంతరం వారికి ఎరిక్షన్ బాబు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భారీగా చెంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలలో షేక్ మాబు, బట్టు సుధాకర్‌రెడ్డి, దోరెడ్డుల రామకృష్ణ, దొడ్డ శేషాద్రి, చంటి, దేశ్ నాగేంద్రబాబు, ఈదర మల్లయ్య, రావి క్రింది సుబ్బారత్నం,కడిమెట్ల శ్రీనివాస యాదవ్, నాయకులు, నల్లగుంట్ల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోతుల బెడదతో ప్రజల బెంబేలు..

- గుంపులు గుంపులుగా ఇళ్లల్లోకి చేరి హల్ చల్

-పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలో పలు గ్రామాల్లో ఏ వీధికి వెళ్ళినా కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వీటిని నియంత్రించేందుకు స్థానిక అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. మండలంలోని పలు గ్రామాల్లో కోతుల బెడద ఎక్కువగా ఉందని ఆయా ప్రాంతాల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో ఇళ్లపై కోతులు స్వైర విహారం చేస్తుండడంతో బయటికి రావటానికి పిల్లలు, మహిళలు, వృద్ధులు భయపడుతున్నారు. దీంతో పిల్లలను ఎక్కడికైనా తీసుకెళ్లాలంటే దగ్గరుండి తీసుకోవాల్సి వస్తుంది.వానరులు చేసే స్వైర విహారానికి ఇళ్ల నుంచి ఎవరు బయటకు వచ్చేందుకు కూడా భయపడుతున్నారు. ఏ వైపు నుంచి వస్తాయో, ఎలా వస్తాయో, ఎవరు పైన దాడి చేస్తాయో అని ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. ఎటు నుంచి వస్తాయో తెలియదు ఇండ్ల లోనికి చొరబడి ఆహార పదార్థాలను, వంటి పదార్థాలను ధ్వంసం చేస్తున్నాయి. ఇటీవల పలువురు పై దాడులు చేయగా గాయాలైన సంఘటన కూడా జరిగాయి. గుంపులు గుంపులుగా వచ్చి ఇళ్లలో వస్తువులను ధ్వంసం చేస్తున్నాయి. తరిమేందుకు వెళ్లిన వారిపై కూడా కోతుల గుంపులు దాడి చేస్తున్నాయి. కళ్ళ ముందే విలువైన వస్తువులు ఎత్తుకెళ్లి పాడు చేస్తున్నా ఏమీ చేయలేని స్థితిలో ప్రజలు చూస్తూ ఉండిపోతున్నారు. ఇండ్ల పైన పెంకులు, రేకుల పైకి ఎక్కి ధ్వంసం చేస్తున్నాయి. రోజుకు రెండు వందలకు పైగా కోతులు పలు గ్రామాల్లో తిరుగుతూ స్వైరవిహారం చేస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని దీంతో తమ విలువైన వస్తువులను ధ్వంసం చేస్తున్నాయని వాటిని కాపాడుకుందామని ప్రయత్నిస్తే తమపై దాడి చేసి గాయపరుస్తుంది ఉన్నాయని గ్రామస్తులు తమ గోడు వెళ్లబోసుకున్నారు.చెట్లపై ఇంటి పై ఉండే వాటర్ ట్యాంకులు పైపులను వేలాడుతూ పైపులను ధ్వంసం చేస్తుండడంతో గ్రామస్తులు అయోమయానికి గురవుతున్నారు. చిన్న పిల్లలను బయట విడిచి పెట్టాలంటే భయాందోళనకు గురి చేస్తున్నాయని ఏ క్షణాన కోతులు దాడి చేస్తాయని బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి కోతుల బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

నేడే సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల సర్వసభ్య సమావేశం గురువారం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జరుగుతుందని ఎంపీడీవో పర్వదాసు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ కందుల వెంకటయ్య అధ్యక్షతన జరుగుతుందని అన్నారు. అన్ని శాఖల అధికారులు తమ నివేదికలను తీసుకొని రావాలని తెలియజేశారు.

వాసవి వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-కనిగిరి : వాసవి వృద్ధుల ఆశ్రమంలో బుధవారం కనిగిరి పట్టణానికి చెందిన సూరే బోయిన గురవయ్య, వెంకట రవణమ్మ కుమారుడు వెంకట వికాస్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వెంకట వికాస్ వృద్ధులకు మధ్యాహ్న భోజనంతో పాటు పండ్లు అందజేశారు. వికాస్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో సుఖంగా సంతోషంగా ఉండాలని వృద్ధులు దీవించారు.

గార్లదిన్నెలో 'పశువిజ్ఞాన బడి'

పశువైద్యాధికారిని రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గార్లదిన్నె గ్రామంలో గల రైతు భరోసా కేంద్రంలో పశు పోషకులకు పశువిజ్ఞాన బడి కార్యక్రమాన్ని బుధవారం గొట్లగట్టు పశువైద్యాధికారిని వీరాజ్యలక్ష్మి నిర్వహించారు ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పశువులకు గాలి కుంటి సాగకుండా టీకాలు వేయించాలని గొర్రెలలో వచ్చెడి నాసు జబ్బు కుటీకాలు వేయించాలన్నారు. అంతేకాకుండా ముఖ్యంగా పోషకులు పశువులకు పశు బీమా చేయించాలని కోరారు. ఈ సందర్భంగా పోషకులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ ఆలయ మాజీ చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డిపశువైద్య సహాయకులు కోటేశ్వరరావు పశుపోషకులు పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలులోని కరెంట్ ఆఫీస్ వద్ద పోసుపల్లె గ్రామానికి తీసుకు వెళ్తున్న మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లుగా కొమరోలు ఎస్సై సుబ్బరాజు తెలిపారు. పోసుపల్లె గ్రామంలో మద్యం దుకాణానికి ఈ మద్యం సీసాలను తీసుకువెళుతున్నట్లుగా ఎస్సై తెలిపారు.

షటిల్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని బొట్లగూడూరులో సంక్రాంతి పండగ సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్‌లో విజేతలకు బుధవారం బహుమతులు ప్రధానోత్సవం చేశారు. మొదటి బహుమతి అనపర్తి.శ్రీనివాస్, పోలినేని. తిరుపతయ్యలు, రెండో బహుమతిని అప్పా రాధా కృష్ణ, తిరుపతిలకు ముఖ్య అతిథులు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పి బాల మురళీకృష్ణ, డీఎంకే రాయుడు, కెవిఎల్ చౌదరిలు విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

మరపగుంట్లలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని మరపగుంట్ల సచివాలయ పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్ వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర బుధవారం ప్రారంభించారు ముఖ్యఅతిథిగా బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య బిజెపి మండల కన్వీనర్ మారు బోయిన వెంకటరమన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఉజ్వల భవిష్యత్ కింద మహిళలకు ఉచిత గ్యాస్ పంపిణీ, ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత్, జలజీవన్ మిషన్ ఇంటింటికి కొళాయి తదితర పథకాల గురించి ప్రజలకు వివరించారు. గ్రామస్తులు బిజెపి నాయకుల్ని ఘనంగా మండల స్థాయి వివిధ శాఖల అధికారులు సర్పంచులు, ఏపిఎం లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ అన్నపురెడ్డి కృష్ణయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శనగలో నీటి యాజమాన్యంతో అధిక దిగుబడి

విశాలాంధ్ర-తాళ్లూరు : శనగ పంటలో నీటి యాజమాన్య పద్ధతులు పాటించినట్టయితే అధిక దిగుబడి సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్ రావు అన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం ఆయన మండలంలోని మల్కాపురం, రజానగరం గ్రామాలలో పర్యటించి శనగ పంట పొలాలను పరిశీలించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. వ్యవసాయాధికారి ప్రసాదరావు మాట్లాడుతూ శనగ పంట వర్షాధార పంట అయినప్పటికీ కొంతమేరకు తేలికపాటి నీటి యాజమాన్య పద్ధతులు పాటించి రైతులు అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. శనగ పంట వేసిన 30 నుండి 35 రోజుల లోపల పంట కొమ్మల దశలో ఉన్న సమయంలో ఒక నీటి తడి ని అందించాలని తెలిపారు. అదేవిధంగా పంట కాలం 55 నుండి 60 రోజులకు చేరుకున్న సమయంలో గింజ కట్టే దశలో మరో తేలికపాటి తడిని అందించినట్లయితే 15 నుండి 20% అధిక దిగుబడిన సాధించవచ్చని ఆయన తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు అశోక్, రైతులు పాల్గొన్నారు.

సేవకునిలా వచ్చా...ఆశీర్వదించండి

- వైసీపీ నియోజకవర్గ అభ్యర్థి చంద్రశేఖర్
- పుల్లలచెరువులో కార్యకర్తల సమావేశం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : సామాన్య కార్యకర్తనైన నేను, జగనన్న ఆదేశాల మేరకు ఈ నియోజకవర్గానికి సేవ చేసేందుకు వైసీపీ అభ్యర్థిగా వచ్చాను ఆశీర్వదించండి. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ తాడిపత్రి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం పుల్లలచెరువు మండల కేంద్రంలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గం వైసీపీకి కంచుకోట అన్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో ఈ విషయాన్ని పార్టీ కార్యకర్తలు అందరూ రుజువు చేశారని విషయాన్ని గుర్తు తెలుగుదేశం పార్టీకి ఈ నియోజకవర్గంలో స్థానమే లేదని టిడిపి నాయకులు ఈ ప్రాంతానికి ఏం చేశారో చెప్పాలని మీరంతా నిలదీయాలని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. పేదలందరికీ వివిధ పథకాల ద్వారా నగదు జమ అవుతుంటే అయిపోయింది ఓర్వలేని తెలుగుదేశం పార్టీ తన అనుకూల విష పత్రికల ద్వారా అసత్య ప్రచారాన్ని చేస్తోందని విమర్శించారు. కార్య కర్తలందరికీ అండగా ఉంటానని, విభేదాలు వద్దని సూచించారు. తొలుతగా చంద్రశేఖర్‌కు పుల్లల చెరువు మండల వైఎస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా జై జగన్... జై చంద్రశేఖర్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. దారి పొడవునా పూలుచల్లి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గ్రామంలో తొలుత ఆంజనేయ స్వామిని దర్శించు కున్న ఆయన పులల చెరువు గ్రామంలో దివంగత నాయకులు కేవీ, కొర్లకుంట. సత్యనారాయణ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దివంగత కంచర్ల వీరయ్య కుటుంబ సభ్యులను, బొర్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆర్థిక సహాయం అందజేశారు. ఏఎంసి మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిపి మోర్తల. సుబ్బారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బివి సుబ్బారెడ్డి, అన్నీ గ్రామాల నాయకులు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి జయప్రదం చేయాలని వెలిగండ్ల మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. మండలం లోని వెలిగండ్ల టిడిపి కార్యాలయం నందు నేటి ఉదయం 10 గంటలకు వెలిగండ్లలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో శ్రద్ధాంజలి మాజీ శాసనసభ్యులు కనిగిరి టిడిపి ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి హాజరవుతారని తెలిపారు.

ఎడ్ల ప్రదర్శన పోషకులను ప్రోత్సహిస్తాం

మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-మద్దిపాడు : ఎడ్ల ప్రదర్శన పశు పోషకులను ప్రోత్సహిస్తామని రాష్ట్ర పట్టణశాఖ మంత్రి, ఆదిమూలపు సురేష్ అన్నారు. కనుమను పురస్కరించుకుని మండలంలోని గుండ్ల సముద్రం గ్రామంలో స్పెస్ విజన్ అధినేత తూమాటి వెంకట నరసింహారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఎడ్ల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి సురేష్ హాజరై మాట్లాడుతూ రాజమండ్రి ప్రాంతంలో కోడి పందేలు నిర్వహిస్తే మన ప్రాంతంలో ఎడ్ల పందాలు నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. సంక్రాంతి పండుగకు ప్రతీకగా ఎడ్లపందాలు నిర్వహించటం మంచి సాంప్రదాయమన్నారు. ఈ పోటీలలో కృష్ణాజిల్లా ఘంటసాలకు చెదిన కృష్ణమోహన్ ఎడ్లకు ప్రథమ బహుమతి లక్ష రూపాయ లను కైవసం చేసుకున్నారు. టంగుటూరు ఎడ్ల జతకు ద్వితీయ బహుమతిగా రూ.90వేలు, కృష్ణా జిల్లాకు చెందిన ఎం విక్కెన్ ఎడ్లజతకు తృతీయ బహుమతిగా రూ. 80వేలు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాకా వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

వెలుగొండ ప్రాజెక్టుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

ఆమ్ ఆద్మీ జిల్లా అధ్యక్షులు సుదర్శన్

విశాలాంధ్ర-మార్కాపురం : మూడు జిల్లాల ప్రజల సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కార మైన వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంపై చిత్తశుద్ధి లేని పాలక ప్రభుత్వాల కల్లబొల్లి మాటలను కట్టి పెట్టాలని, ముఖ్యమంత్రి సహా రాష్ట్ర మంత్రులు ఈ ప్రాంత ఎమ్మెల్యేలు వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంపై అబద్ధపు మాటలు ఇక చల్లవని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్ అన్నారు. బుధవారం మార్కాపురం రెవిన్యూ డివిజన్ కేంద్రంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యా లయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కావాల్సిన నిధులను మంజూరు చేయకుండా వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో సహా రాష్ట్ర మంత్రులు నుండి ఈ ప్రాంత ఎమ్మెల్యేల దాకా చెప్పిందే చెబుతూ అబద్ధపు మాటలతో ఈ ప్రాంత ప్రజలను ఎల్లకాలం మోసం చేయలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ మార్కాపురం టౌన్ అధ్యక్షులు నల్లూరి రమ ణయ్య, మార్కాపురం నియోజకవర్గ యూత్ నాయ కులు కె.నవీన్ కుమార్ పాల్గొన్నారు.

కుష్టు రోగుల అనుమానితులను గుర్తించండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి ప్రతి వ్యక్తి పరిశీలించి కుష్టు రోగుల లక్షణాలు ఉన్న వారిని గుర్తించాలని దర్శి డివిజన్ డిప్యూటీ పారా మెడికల్ అధికారి ఎన్ సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల శంకరాపురం, నూ జిల్లపల్లి, మారెళ్ళ, భీమవరం, ఈదర, బీవీ పాలెం గ్రామాలలో బుధవారం పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ముగ్గురిని లెప్రసీ రోగులుగా గుర్తించామని, వీరికి ఆరు నెలలు లేదా 12 నెలల పాటు ఉచితంగా ఆయా గ్రామాల్లోని ఆషాల ద్వారా మందులు అందజేస్తారు. గ్రామంలోని ఏఎన్ఎం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పర్యవేక్షణలో చికిత్స ద్వారా మచ్చలును దశలోనే లెప్రసీ వ్యాధిని నయం చేయవచ్చని అన్నారు. వైద్యాధికారి బి మధు శంకర్ మాట్లాడుతూ కొత్తగా వస్తున్న లెప్రసీ కేసుల కుటుంబ సభ్యులను చుట్టుప్రక్కల 250 కుటుంబ సభ్యులందరినీ ప్రత్యేకంగా సర్వే చేసి ఇంకా ఏమైనా అనుమానుతులను మచ్చలు ఉన్న వారిని గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎద్యుకేటర్ కే ఏ రాజు, హెల్త్ సూపర్వైజర్ సిహెచ్ నాగేశ్వరరావు, ఏ అంజమ్మ, హెల్త్ అసిస్టెంట్ ఎస్‌కే యంయం.సుభాని, ఆశాలు పాల్గొన్నారు.

సెర్ఫ్ ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్థానిక వైఎస్ఆర్ క్రాంతి పదం కార్యాలయంలో సెర్ఫ్ సంస్థలో పనిచేస్తున్న ఏపిఎం, సీసీ, అకౌంటెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి బుధవారం నిరసన తెలిపారు. గత నాలుగు రోజులుగా సెర్ఫ్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని కోరుతూ విధి నిర్వహణలో లో పనిచేస్తూ నిరసన వ్యక్తం చేశారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో ఏపీఎం బి హనుమంతరావు, సీసీ ఈ మోహనరావు, పి గురవయ్య, అకౌంటెంట్ జి మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రభుత్వం అన్ని శాఖలకు సంబంధించి గ్రామపంచాయతీలలో గ్రామ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బి శంకర రావు అన్నారు. స్థానిక మండల పరిషత్తు సమావేశపు హాలులో బుధవారం అన్ని శాఖల అధికారులకు శిక్షణ ఇచ్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసుకొని గ్రామ సభ ద్వారా అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి శ్రీదేవి. ట్రైనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కళానికేతన్ నాటిక పోటీలలో ప్రథమ స్థానంలో 'చీకటి పువ్వు'

విశాలాంధ్ర-పర్చూరు: వీరన్నపాలెంలోని కళానికేతన్ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి నాటిక పోటీలలో ప్రథమ ప్రదర్శనగా చీకటి పువ్వు నాటిక నలిచింది. కమిటీ వారు ప్రకటించిన రూ.15 వేలు నగదు, జ్ఞాపికను అందించారు. ద్వితీయ స్థానంలో కొత్త పరిమళం ఉండగా..రూ.10 వేలు, తృతీయ స్థానంలో ఉన్న నాటిక ఇంద్రప్రస్థంకు రూ.5 వేలు, ఉత్తమ జూరీ ప్రదర్శనలో రైతేరాజు నాటిక నిలిచింది. వ్యక్తిగత బహుమతులను అందించారు. నాటికల ప్రదర్శనను విజయవంతం ప్రజలకు, కళాకారులకు, కళాభిమానులకు కళానికేతన్ ప్రతినిధులు వైబీ చౌదరి, సిహెచ్ సాయిబాబు, కొల్లా శ్రీనివాసరావు ధన్యవాదములు తెలిపారు.

సంక్రాంతి సంబరాల్లో ఏలూరి, ప్రత్తిపాటి

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలో అనంతవరం, యద్దనపూడి గ్రామాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2024 సంవత్సరంలో ప్రజలందరూ పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. నల్లపునేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, గుదే పాండురంగారావు, గుదే తారక రామారావు, రావిపాటి సీతయ్య, కొరటాల వంశీకృష్ణ, సూరిశెట్టి శ్రీనివాసరావు, కొండల రాయుడు, షేక్ బాజీ, ఈరపనేని వాసు, సింగ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

150 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజక వర్గ ఇంఛార్జి ఎంఎం కొండయ్య నాయకత్వంలో ధోని కనకరాజు ఆధ్వర్యంలో మండలంలోని వాడరేవు గ్రామంకు చెందిన 150 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొండయ్య వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి పాలనతో విసిగిపోయి తెదేపా అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ తెదేపాలో చేరుతున్నారన్నారు. రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్, నాసిక వీరభద్రయ్య, నాయకులు బుద్ధి బసవాచారి, కూరపాటి పూర్ణ, కౌతరపు జనార్ధన్ రావు, గుర్రం మల్లేశ్వరరావు, కర్పూరపు సుబ్బలక్ష్మి, ఎర్ర శివ నాగ మల్లేశ్వరి, తెల్లబోలు నాగేశ్వరరావు, ధోని అప్పలరావు, ధోని మన్నయ్య, బొంది గురునాథం, గనగల వెంకన్న, చాపల పరదేశి, చేపల అప్పలరాజు, ఓసిపల్లి రాజబాబు, ధోని రాజు, కోవిరి శీను, మహిళలు పాల్గొన్నారు.

'ఫిష్ ఆంధ్ర' మాటున ఇతర వ్యాపారం

విశాలాంధ్ర - వేటపాలెం : మండలంలోని చల్లారెడ్డిపాలెం పరిధిలోని ఫిష్ ఆంధ్ర పేరిట తానాకాలనీకి చెందిన ఒక వ్యక్తి ప్రభుత్వం వద్ద సబ్సిడీ తీసుకొని కుందేరు స్థలంలో దాదాపుగా 20 సెంట్లు వరకు కుందేరుకు చెందిన ప్రభుత్వ స్థలం ఆక్రమించు కొని ఫిష్ ఆంధ్రను నెలకొల్పాడు. ప్రభుత్వం వద్ద సబ్సిడీ పొందిన సదరు వ్యక్తి సబ్సిడీ కోసమే అన్నట్లుగా ఎప్పుడో నెలకి రెండు మూడు సార్లు మాత్రమే ఫిష్ ఆంధ్ర స్టాల్‌ను ఓపెన్ చేస్తూ మమ అనిపించుకుంటున్నాడు. ఫిష్ ఆంధ్ర పేరిట కొనసాగుతున్న స్టాల్స్‌లో ఎలాంటి ఇతర వాణిజ్య వ్యాపారాలు జరగరాదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ ఇప్పుడు కొత్తగా ఫిష్ ఆంధ్రాకు సంబంధించిన స్టాల్‌లో హాన్నా టీ కేఫ్ అని కొత్త వ్యాపారం కొనసాగిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఫిష్ ఆంధ్రలో టీ కేఫ్‌ని కొనసాగిస్తున్న వ్యక్తి తమకు రాజకీయ అండదండలు ఉన్నాయని, అంతా నా ఇష్టం అన్నట్లుగా సదరు వ్యక్తి వ్యవహరించడం ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడిచే విధంగా ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న ఇలాంటి వ్యాపారులపై తగిన చర్యలు తీసుకొని చట్ట వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఇలాంటి వాటిపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

వైసీపీ ప్రభుత్వంలో పేదలకు పండుగ కానుక కరువు

– సీపీఐ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్

విశాలాంధ్ర - బాపట్ల : వైసీపీ ప్రభుత్వంలో పేదలకు అందించే పండుగ కానుక కూడా కరువైందని సీపీఐ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్ విమర్శిం చారు. ఏఐటీయూసీ కార్యాల యంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పండగ పూట ప్రతి తెలుగింటి లోగిలి సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వాలు సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పర్వదినాలను పురస్కరించుకుని పండుగ కానుకలు అందించేవారని తెలిపారు. వైసీపీ అధి కారంలోకి వచ్చిన అనంతరం పండుగ కానుకులు రద్దు చేసి పేదవాడి పొట్ట గొట్టిందని మండిపడ్డారు. కేంద్రం ప్రభుత్వం పిడిఎస్ పథకం ద్వారా బియ్యం ఉచితంగా అందిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం జేబులో నుంచి తీసి ఇచ్చినట్టు ప్రచారం చేసుకోవడం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విపరీతంగా పెంచిన నిత్యవసర ధరలతో పేద మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా సత మతమవుతూ ఉన్నాయన్నారు. తుపాను కారణంగా అకాల వర్షాలతో పంటలు నీటిపాలై ఆర్థిక వనరులు సమకూర్చక పోవడంతో పేద బడుగు బలహీన వర్గాలు పండుగ వాతావరణానికి దూరంగా ఉండవలసి వచ్చిందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అన్ని వ్యవస్థలో రోడ్లు మీదే కాలం గడుపుతున్నారని అందరూ ఏకతాటి పైకి వచ్చి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపుతామని హెచ్చరించారు.

చేనేత మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఒక నాడు మూడు పువ్వులు ఆరు కాయలుగా విలసిల్లిన చేనేత పరిశ్రమ నేడు పాలకుల పుణ్యమా అంటూ సంక్షోభంలో కూరుకు పోతుండటంతో వృత్తినే నమ్ముకుని బతుకుతున్న నేతన్నలకు ఉపాధి కరువై పొట్ట చేతపట్టుకొని ఇతర పనులకు వలసలు పోవలసిన దుస్థితి ఏర్పడిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గొట్టుముక్కల బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రమైన చెరుకుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర 13వ మహాసభలు ఈ నెల 20,21 తేదీలలో మంగళగిరిలోని శ్రీ మార్కెండేయ పద్మశాలీయ కళ్యాణ మండపం నందు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. దేశంలో వ్యవసాయం తరువాత అతి రెండవ పెద్ద కుటీర పరిశ్రమగా గుర్తింపు పొందిన చేనేత పరిశ్రమ స్వాతంత్ర్య ఉద్యమంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించండి స్వదేశీ వస్త్రాలను ధరించండి అంటూ మహాత్మ గాంధి ఇచ్చిన పిలుపుకు లక్షలాది మంది రోడ్ల పైకి వచ్చి విదేశీ వస్త్రాలను దగ్ధం చేసి స్వాతంత్ర్య ఉద్యమాని మలుపు తిప్పిన చరిత్ర చేనేతకు దక్కిందని బాలాజీ తెలిపారు. చేనేత సహకార వ్యవస్థ రూపకల్పన, సహకార నూలు మిల్లుల ఏర్పాటులో చేనేత కార్మికసంఘం కీలక పాత్ర పోషించిందని ఆయన చెప్పారు. 20,21 తేదీలలో నిర్వహిస్తున్న ఈ మహాసభలలో చేనేత కార్మికులు, పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాలను రూపొందించడం జరుగుతుందని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బాలాజీ కోరారు. ఈ సమావేశంలో జిల్లా సమితి సభ్యులు కొడాలి రామ కోటేశ్వరరావు, వి. చంద్రమౌళి పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని కోవిలంపాడు పంచాయితీలోని మిట్టపాలెం గ్రామంలో కాకతీయ కమ్మ సత్రం ఆవరణంలో మాజీ ముఖ్యమంత్రి, కీ.శే. నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ తెలిపారు. కావున ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండలంలోని టీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాధవప్రసాద్ కోరారు.

సంతమాగులూరు సీఐగా నరసింహారావు బాధ్యతలు

విశాలాంధ్ర-అద్దంకి : సంతమాగులూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కె,నరసింహారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సంతమాగులూరుకు నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన నరశింహారావు బుధవారం అద్దంకి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త పానెం హనిమిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-అద్దంకి : మండలంలోని మోదేపల్లి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు మద్దిరెడ్డి నరశింహారెడ్డి, రమణారెడ్డి, ఎంపిటీసీ సుంకర శ్రీనివాసరెడ్డి, నల్లపనేని శ్రీనివాసచౌదరి ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైసీపీలో చేరారు. టీడీపీని వీడి వైసీపీలోకి చేరుతున్న వీరికి బుధవారం అద్దంకి వైకాపా కార్యాలయంలో వైకాపా ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

సభా వేదిక ఏర్పాట్లలో ఎమ్మెల్యే గొట్టిపాటి

విశాలాంధ్ర-అద్దంకి : తిరుపతి జిల్లా వెంకటగిరిలో ఈనెల 19న తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పాల్గొనే రా....కదలిరా బహిరంగ సభా వేదిక ఏర్పాట్ల పనులను బుధవారం అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి,వెంకటగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కురుగొండ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కర్లపాలెంలో ఫ్లెక్సీలు తొలగింపు

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో ఉన్న వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను ఎస్సై శివయ్య, కార్యదర్శి మోడీ శ్రీనివాసరావులు సిబ్బందితో తొలగించారు. ఇటీవల కర్లపాలెంలో సెంటర్లో ఉన్న టీడీపీకి చెందిన నాయకుల ఫ్లెక్సీలను అర్ధరాత్రులు కొంతమంది యువకులు చించివేశారు. ఈ ఘటనలపై కేసు నమోదు చేశారు. ఇటువంటి ఘటనలు మరోసారి పునరావృత్తం కాకుండా జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తక్షణ చర్యలుగా ఫ్లెక్సీలను తొలగించాలని ఆదేశాలు చేయటంతో ఫ్లెక్సీలను తొలగించారు.

24న మెగా రక్తదాన శిబిరం

- ఎమ్మెల్యే అనగాని

విశాలాంధ్ర - బాపట్ల : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి టీడీపీ నాయకులు పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయమని శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిటాల యువ సేన, ఎన్టీఆర్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 24న పరిటాల రవీంద్ర వర్ధంతిని పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరంతో పాటు వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత 17 సంవత్సరాలుగా పరిటాల యువసేన నాయకులు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పరిటాల యువసేన అధ్యక్షులు దండ మూడి ధరణి కుమార్, నాయకులు జీవి నాగేశ్వర రావు, వేమూరి అజయ్, ధర్మతేజ, రవి పాల్గొన్నారు.

పంచాయతీ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని అయ్యలూరివారిపల్లి సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి బుధవారం పంచాయితీ కార్యాలయ ఆవరణంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీలోని ప్రతి ఇంటికి క్యాలెండర్‌ను పంపిణీ చేస్తున్నామని ఈ సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముత్యాల నారాయణరెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సిమెంటు రోడ్డుకు భూమిపూజ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామ పంచాయతీ నందు బుధవారం జీజీఎంపీ పథకం కింద రామాలయం వీధి సిమెంట్ రోడ్‌కు సుమారు 10 లక్షల నిధులతో కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూధన్ యాదవ్ సహకారంతో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, పాలుగుళ్ళ మోహన్‌రెడ్డిల చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ బోయిల్లా తిరుపతిరెడ్డి, ముత్యాల తిరుమలయ్య, పాలుగుళ్ల వెంకటరెడ్డి, భూమిరెడ్డి రామిరెడ్డి, ముత్యాల రవిచంద్రరెడ్డి, పాలుగుల్ల నాగేశ్వర్‌రెడ్డి, నెలటూరి రమణారెడ్డి, పాలుగుల్ల శ్రీనివాస్‌రెడ్డి, గంట కొండారెడ్డి, సమ్మన రమేష్, పత్తేరపు శివరామకృష్ణ, గంట అశోక్‌రెడ్డి, దేవతి సురేంద్ర, గేనిక గురుబ్రహ్మం మరియు గ్రామ ప్రజలు పాలుకొన్నారు.

అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలి

- ఎస్మాకి లిఖిత పూర్వక సమాధానం

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఎస్మా చట్టాన్ని అంగన్వాడీలపై ప్రభుత్వం ప్రయోగిస్తూ ఈనెల 9న విడుదల చేసిన జీవో నెంబర్ 2 ఎస్మా నోటీసుకు అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ 37వ రోజు సమ్మె బుధవారం వెలిగండ్ల అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయం నందు సిబ్బంది శామ్యూల్ యు డి సి చాందినికి లిఖిత పూర్వక సమాధానం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు వెంకట శ్రీలక్ష్మి మాట్లాడుతూ మా ప్రయోజనాల కోసం జీతాలు తక్కువని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేక సమ్మెకు దిగవలసి వచ్చిందని అటువంటి తరుణంలో మా సెంటర్లో తాళాలు పగలకొట్టి వేరే డిపార్ట్‌మెంట్ వారి చేత సెంటర్లు నడిపిస్తున్న ఈ క్రమంలో మరలా తొమ్మిదిన మా మీద ఎస్మా చట్టం జీవో నెంబర్ 2 తీసుకువచ్చి నోటీసులు రూపకంగా తలుపులకి గోడలకి అంటించి వ్యక్తులకు ఇచ్చిపోయారని ఆమె అన్నారు. అయినా మేము ఎటువంటి తప్పు చేయలేదని సమ్మె చట్టబద్ధంగా సమ్మె నోటీసు కార్యాలయాల్లో ముందుగా ఇచ్చామని వారన్నారు. మా హక్కుల కోసం మేము సమ్మె చేస్తుంటే ప్రభుత్వం చర్చలు అని చెప్పి విఫలం చేసి భయభ్రాంతులను చేశారని, అయినా కూడా మేము భయపడలేదని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించాలని, విజయవాడలో జరుగుతున్న నిరవధిక దీక్షకు మద్దతుకు వెలిగండ్ల ప్రాజెక్టు పరిధిలో రిలే దీక్ష జరిగిందని వారన్నారు. అనంతరం గ్రామ సేవకులు మండల నాయకులు తాతపూడి ఇజ్రాయెల్ ప్రకాశం హాజరై అంగనవాడిలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వై శారద, తాతపూడి ప్రమీల, నేరెళ్ల మాధవి , బిజ్జంజయమ్మ గ్యార ఈశ్వరమ్మ, నా రోజు అరుణ, గొర్ర ముచ్చు సలోమి, హుస్సేనమ్మ, రెడ్డెం తిరుపతమ్మ, రాధా, ఎస్తేరు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే యువతకు ఉపాధి

- ముత్తుములను మర్యాదపూర్వకంగా కలిసిన మొహిద్దీన్‌పురం గ్రామ యువకులు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని అర్ధవీడు మండలం, మొహిద్దీన్ పురం గ్రామానికి చెందిన చేగిరెడ్డి ధనకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ యువకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ తాము రాబోయే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోబోతున్నామని తమ మొదటి ఓటును ముత్తుముల అశోక్‌రెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు. టీడీపీ ఇన్‌చార్జి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేనల ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని, అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు యువగళం ద్వారా ఉపాధి కల్పించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోహిద్దిన్‌పురం గ్రామానికి చెందిన యువకులు చేగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, వేల్పుల రంగపవన్, దూదేకుల చిన్న కాశయ్య, వేల్పుల ఏడుకొండలు, రావిపాటి అభిషేక్‌రెడ్డి, ఉప్పరపల్లి వాసు, గొల్ల గోవర్ధన్, నూతలపాటి చంద్రశేఖర్, వేల్పుల పవన్ కుమార్, వేల్పుల రోషి, వేల్పుల వర్ధన్, అంజి, గుమ్మళ్ళ నవీన్ కుమార్, కాశీ, షేక్ యాసిన్, గుమ్మళ్ళ హర్ష, బొందిలి హనుమా, బెజ్జల మధు కుమార్, దూదేకుల రజాక్, ఖాసీం, బండారు రఘు, వీర రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

యువత 'అల్లూరి'ని స్ఫూర్తిగా తీసుకోవాలి

- మాగుంట రాఘవరెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు : గుంటూరు రోడ్డులో ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహానికి బుధవారం మాగుంట రాఘవరెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన ఒంగోలు నగరంలో క్షత్రియ సంఘం మరియు ప్రకాశం జిల్లా అల్లూరి సీతారామరాజు సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విగ్రహావిష్కరణ రోజు అందుబాటులో లేకపోవడం వల్ల ఈరోజు వచ్చి ఆ మహానుభావుడిని గుర్తు చేసుకోవడం జరిగిందని ఒంగోలు నగరంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయటం మంచి పరిణామమని అన్నారు. ఇప్పుడు ఉన్న యువత ప్రతి ఒక్కరు ఆయనని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అల్లూరి సీతారామరాజు సేవా సమితి అధ్యక్షులు వాసు మరియు రావూరి బుజ్జికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. వంగవీటి మోహన రంగా సేవా దళ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు రావూరి బుజ్జి మాట్లాడుతూ మేము ఒక సంవత్సరం నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం ఒంగోలులో ఏర్పాటు చేయాలని అనుకోని ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డిని కలిసి అడగడం జరిగింది. విగ్రహానికి సంబంధించిన అనుమతులు మాకు ఇప్పించిన వాసన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. విగ్రహ ఆవిష్కరణ రోజు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, రాఘవరెడ్డి అందుబాటు లేకపోవడం వల్ల ఈరోజు రాఘవరెడ్డి వచ్చి అల్లూరి సీతారామరాజుకి నివాళులు అర్పించడం జరిగింది. మాగుంట కుటుంబం బాలినేని కుటుంబం మాకు అండగా నిలుస్తారని భవిష్యత్తులో వీరి ప్రయాణం ఎటో మా అందరి ప్రయాణం అటే ఉంటుందని బుజ్జి అన్నారు. మాజీ సూపర్ బజార్ చైర్మన్ తాత ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ బెల్లం సత్యనారాయణ, ప్రభాస్ ఫ్యాన్స్ నగర అధ్యక్షులు సిహెచ్ నాగరాజు, షాజహాన్, పెండ్యాల శ్రీను, సుధారెడ్డి, ముత్తు సాయి చందు, కాజ, దిలీప్, బ్రహ్మం, మరాఠీ పాలెం సాయి, ఖాదర్, వెంకీ, సుకుమార్ మరియు రావూరిబుజ్జి ఫ్రెండ్ సర్కిల్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల: ఈ నెల 19వ తేదీ శుక్రవారం విజయవాడలో జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలని కనిగిరి నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల సర్పంచి తాతపూడి సురేష్ బాబు కోరారు. బుధవారం రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం విజయవాడలో ఘనంగా నిర్వహిస్తున్నందున నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బహుజన నాయకులు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఆరు మండలాల నుండి బస్సులు బయలుదేరుతాయని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

టీడీపీలో చేరిన ఎస్సీ కుటుంబాలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం దిరిశవంచ గ్రామంలో ఎనిమిది ఎస్సీ కుటుంబాలు బుధవారం వైసీపీని వీడి టీడీపీలో పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఉగ్ర నరసింహారెడ్డి టిడిపి కండువా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నారపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, బ్రహ్మయ్య, గారపాటి సుబ్బారావు, కోటయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కర్లపాలెం మండలం పేరలి గ్రామానికి చెందిన మల్లెల సంసోన్ రాజు క్యాన్సర్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఫౌండేషన్ సభ్యుడు కాగిత కోటేశ్వరరావు అధ్యక్షుడు విన్నకోట సురేష్‌కు తెలపగా అర్ధిక సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో బుధవారం బాధిత కుటుబానికి కోటేశ్వరరావు రూ. 5 వేలు ఆర్ధిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ సభ్యులు, కాగిత కోటేశ్వరరావు, పొట్నూరి బాలకృష్ణ, మల్లెల రవి, కాగిత జార్జ్, కాగిత ఫ్రాన్సిస్, కాగిత రత్నం, మల్లెల ఉదయ్ పాల్గొన్నారు.

సాంప్రదాయాల సంక్రాంతి

విశాలాంధ్ర-మద్దిపూడి: సాంప్రదాయాలకు పెట్టింది పేరు సంక్రాంతి పండుగ అని జిల్లా ఎంపిపి సంఘ అధ్యక్షులు, ఎంపిపి వాకా వెంకట రెడ్డి అన్నారు. సంక్రాంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనేక గ్రామాలలో రాజకీయాలకు అతీతంగా ఈ సంక్రాంతి ముగ్గుల పోటీలు జరిగాయి. గుండ్ల సముద్రం గ్రామంలో స్పెస్ విజన్ అధినేత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.

కేజీ బేసిన్ గ్యాస్ , చమురు ఆంధ్రుల రాజ్యాంగ హక్కు

కేజీ బేసిన్ గ్యాస్ పోరాట కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహన్

విశాలాంధ్ర-చీరాల: ఇటీవల కేజీ బేసిన్ బంగాళాఖాతం సమీపంలో ఉన్న ఆయిల్ గ్యాస్ నిక్షేపాలు ఆంధ్రుల సొత్తు,రాజ్యాంగ హక్కు అని కేజీ బేసిన్ గ్యాస్ పోరాట కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహన్ అన్నారు. జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం, ఘంటసాల చైతన్య వేదిక, కేజీ బేసిన్ గ్యాస్ పోరాట కమిటీ,రైతు సంఘం,చీరాల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఇతర ప్రజా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో కేజీ బేసిన్ చమురునిక్షేపాలపై బుధవారం చీరాలలోని ఘంటసాల విగ్రహం వద్ద ప్రచార కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ 12వ ఆర్థిక సంఘం సిఫార్సులకు అనుగుణంగా 50 శాతం కేజీ బేసిన్ నిక్షేపాలు లాభాలు ఆంధ్రకే చెందాలని డిమాండ్ చేశారు. ముందుగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అధికార ప్రతిపక్ష పార్టీలు ఈ అంశాన్ని వారి మేనిఫెస్టోలో చేర్చాలని, ఈ అంశంపై చర్చ జరగాలని కోరారు. మన రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలన్నీ ఈ విషయంపై మాట్లాడాలని విస్తృతంగా చర్చ జరగాలని రానున్న ఎన్నికలు అందుకు సరైన సమయం మని సమావేశంలో తీర్మానించటం జరిగింది. ఈ సమావేశంలో చీరాల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరిహర రావు,ఎం మణి బాబు,రైతు సంఘం నాయకులు డివి రమణయ్య, ఆనోది శంకర్,సురేష్, అభ్యుదయ భావాల వేదిక ఎస్ కె రవూఫ్, జయ రామిరెడ్డి చైతన్యకుమార్,రాంబాబు శివప్రసాద్,చినబాబు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో రక్తదాన శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-చీమకుర్తి చీమకుర్తి సామాజిక వైద్యశాలలో 17వ తేదీ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. రక్త దాన శిబిరాన్ని ప్రారంభించడానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ప్రారంభించి, రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి సభ్యులైన బత్తుల జోహార్‌రెడ్డి అందించిన 100 పూల మొక్కలు పండ్ల మొక్కలను చీమకుర్తి హాస్పిటల్ ఆవరణంలో నాటడం జరిగింది. ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో హాస్పిటల్ ఇన్చార్జి ఇవన్ని స్పెషలిస్ట్ సాయి మరియు మున్సిపల్ చైర్మన్ గోపవరపు రాజ్యలక్ష్మి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా రక్తదానం చాలా గొప్పదని రక్తదానం ప్రాణదానంతో సమానమని అలాంటి రక్తదాన శిబిరంలో నేను భాగస్వామిని కావడం చాలా ఆనందంగా ఉందని ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రజలందరికీ నా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు గుండా చిన్న వెంకటేశ్వర్లు సెక్రెటరీ అంబటి వీరారెడ్డి,మాజీ కార్యదర్శి పరాంకుశం శ్రీనివాసమూర్తి, బత్తుల కృష్ణారెడ్డి, దొంతు లక్ష్మీనరసింహం, వెల్లంపల్లి రంగారావు, గొల్లపూడి ఫణి, గోగినేని హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

37వ రోజుకు అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర-తెనాలి : 37వ రోజుకు చేరిన అంగన్వాడీల కార్యకర్తల నిర వధిక సమ్మె. సీపీఎం జిల్లా కమిటి నాయకులు ఎన్.భవన్నారాయణ మాట్లాడుతూ తమ పార్టీ కార్యకర్తలు గత 5వారాలుగా అంగన్వాడీల న్యాయమైన పోరాటానికి మద్దతుగా ప్రజల్లో ప్రచారం చేస్తున్నారని, పాలకపార్టీ నాయకులు కొంతమంది కావాలనే అంగన్వాడీ కార్య కర్తలపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నామన్నారు. పిడిఎఫ్ ఎమ్మె ల్సీలు కూడా సమ్మె పరిష్కారానికి కృషి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అంగన్వాడీల పోరాటం తప్పక విజయం సాధిస్తుందని విశ్వా సం వ్యక్తం చేశారు. యుటిఎఫ్ నాయకులు టి.శివశంకరరావు సంఘీ భావం తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కుమారి, పావని, రాధకుమారి, నీలవేణి, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

లోపాలు లేకుండా కులగణన సర్వే నిర్వహించాలి

కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : ఎలాంటి లోపాలు లేకుండా కులగణన సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సర్వే నిర్వహణపై బుధవారం ప్రకాశం భవనం నుంచి మున్సిపల్ కమిషనర్లు, ఎం.పి.డి.ఓ.లు, తహశీల్దార్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై సమగ్ర వివరాలు సేకరించేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 19 నుంచి ఈ సర్వేను చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. దీని ప్రాధాన్యతను గుర్తించి సర్వే నిర్వహణ సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించ కుండా, వివరాలను నమోదు చేయడంలో క్షేత్ర స్థాయి సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ దిశగా నిరంతరం పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్లు, ఎం.పి. డి.ఓ.లు, తహశీల్దార్లను ఆయన ఆదేశించారు. ఇందుకు అవసరమైన సన్నాహక సమావేశాన్ని మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో గురువారం ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 19 నుంచి 28వ తేదీ వరకు 10 రోజులపాటు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు నమోదు చేయాలన్నారు. అనివార్య కారణాల వలన ఈ 10 రోజులపాటు స్థానికంగా అందుబాటులోలేని ప్రజలు తమ వివరాలను 29వ తేదీ నుంచి ఫిబ్ర వరి 2వ తేదీ వరకు ఐదు రోజులపాటు తమ పరిధిలోని సచివాలయంలో నమోదు చేయించు కోవలసి ఉంటుందన్నారు. ఈ విషయాలపై ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. స్థానికంగా ఉంటున్న కుల సంఘాల నాయకులతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బందికి ఏదు రయ్యే సమస్యలు , సందేహాలను తీర్చేలా ఎం.పి. డి.ఓ.లు ఈ సర్వేపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ చెప్పారు. మండల స్థాయి అధికా రులందరూ తమకు కేటాయించిన గ్రామాలను ప్రతి రోజూ సందర్శించాలని, సూపర్‌వైజర్లు కూడా ప్రతి రోజూ ఫీల్డ్‌లో ఉండేలా ఎంపీడీవోలు , తహశీల్దార్లు పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 19న విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తున్న కార్యక్రమానికి ప్రతి సచివాలయం నుంచి ప్రజలు తరలివెళ్లేలా అవసరమైన రవాణా సౌకర్యం కోసం ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, సంక్షేమ శాఖల అధికారుల సహ కారం తీసుకోవాలని మండల స్థాయి అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. విజయవాడలో నిర్వహించే కార్యక్రమ నోడల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఒంగోలు, కనిగిరి ఆర్.డి.ఓ.లకు, మార్కాపురం సబ్ కలెక్టర్కు ఆయన సూచించారు. ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి పోటీలు ముగిసిన చోట ఘనంగా ముగింపు వేడుకలు నిర్వహించి విజేతలైన క్రీడాకారులను అభినందించి నియోజకవర్గ స్థాయి పోటీలకు పంపించాలని చెప్పారు. అసైన్డ్ ల్యాండ్ ఫ్రీ హోల్డింగ్ విషయంలో నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

నిజమైన అసైనీలకు ప్రయోజనం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. వీటికి సంబంధించిన ప్రతిపాదనలు సమగ్రంగా ఉండా లని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జడ్పీ సి.ఈ.ఓ. జాలిరెడ్డి, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, మెప్మా పి.డి. రవికుమార్ జి.ఎస్.డబ్ల్యు.ఎస్. నోడల్ అధికారి ఉషారాణి, అధికారులు పాల్గొన్నారు.

సీఆర్ నగర్‌లో క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరం

- ప్రారంభించిన సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు చౌడవరంలోని సీపీఐ కాలనీ చంద్ర రాజేశ్వరరావు(సీఆర్) నగర్‌లో అమెరికన్ ఆంకా లజీ ఇన్‌స్టిట్యూట్ ద్వారా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు బుధవారం ఉచితంగా నిర్వహించారు. క్యాన్సర్ లక్షణాలు కలిగిన వారికి వైద్యులు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ప్రారంభించగా డాక్టర్ సౌమ్య, శ్రీనాథ్, అమెరికన్ ఆంకాలజీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిబిరంలో అనేకమందికి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అలాగే శంకర్ కంటి ఆసుపత్రి ద్వారా కంటి చూపు మందకిచ్చిన వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర్ కంటి ఆసుపత్రి వారిచే ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని మాల్యాద్రి వెల్లడించారు. గతంలో శంకర్ కంటి ఆసుపత్రి వారి ద్వారా మూడు క్యాంపులు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా పలువురికి ఆపరేషన్లు నిర్వహించడం జరిగిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, దేవా నాయక్, బుజ్జి, సుబ్బారావు, శ్రీను పాల్గొన్నారు.

కొత్తగూడెం ఎమ్మెల్యేను కలిసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-పొన్నూరు: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బంధువు లను కలిసేందుకు పొన్నూరు ప్రాంతా నికి విచ్చేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ నాయ కుడు కూనంనేని సాంబ శివరావును స్థానిక సీపీఐ, ఏఐటీయూసీ, నాయకులు ఏపీటీఎఫ్ మండల అధ్యక్షు డు ఎంఎం ఖుద్దూస్ ఇంట్లో బుధవారం మర్యాద పూర్వ కంగా కలిశారు. దుశ్శాలువాతో ఘనంగా సత్క రించారు. సాంబశివరావు స్థానికంగా సీపీఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులను ఆయన అభినందించారు. సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆరేటి సురేష్, గోగినేని పరశురామయ్యలు పాల్గొన్నారు.

వాడిగావేడిగా మండల సర్వసభ్య సమావేశం

- మండల పరిషత్ నిధులపై అడిగిన బి.వెంగయ్య
- అధికారుల డుమ్మా
- నామమాత్రంగా ప్రజా ప్రతినిధులు హాజరు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : బుధవారం స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం యంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్ష తన జరిగింది. వివిధ శాఖలకు చెంది న అధికారులు సగం మంది డుమ్మా కొట్టారు. ఈ సందర్భంగా సమావే శంలో ముందుగా తెలుగుదేశం ఎంపీటీసీ బొమ్మనబోయిన వెంకటే శ్వర్లు (వెంగయ్య) మాట్లాడుతూ మండల పరిషత్ పాలకవర్గం అధి కారం చేపట్టిన తరువాత మండలా నికి వచ్చిన నిధుల వివరాలు తెల పాలని అదేవిధంగా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన ఎంపీటీసీ లకు మంజూరు చేసిన నిధులు గురించి ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లును వివరణ అడగ్గా ఉప్పలపాడు, బోయమడుగుల పంచా యతీలలో అంతర్గత సిమెంట్ రహ దారులకు నిధులు మంజూరు చేసి నట్లు తెలిపారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు శాఖాపరమైన సమాచారాన్ని సమా వేశంలో వివరించగా విద్యుత్, తాగు నీరు, విద్యాశాఖ సమస్యలను పలువు రు సభ్యులు సమావేశం దృష్టికి తీసుకురాగా అధికారులు వివరణ ఇచ్చారు. ఈసందర్భంగా రెవెన్యూ, ఆర్టీసి, ఎక్సైజ్ , రహదారులు భవ నాలు, నీటిపారుదలశాఖ, పంచా యతీ రాజ్, అటవీ, ఇరిగేషన్ శాఖ అధికారులు సమావేశానికి రాకపోవ డంపై ఎంపీపీ వెంటనే సంబంధిత అధికారులకు మెమోలు ఇచ్చి తగిన చర్యలు తీసుకునే విధంగా ఉన్నతాధి కారులకు సిఫారసు చేయాలని ఎంపిడిఓకు సూచించారు. ఈ సమావేశంలోఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, యంపిడిఓ రామచంద్ర రావు, టిడిపి యంపిటిసి బి.వెంగ య్య,మండల కోఆప్షన్ సభ్యుడు పఠాన్ మహబూబ్, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల ఎంపిక పట్ల హర్షం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పీసీసీ అధ్యక్షురాలుగా వైయస్ షర్మిల సిడబ్ల్యూసి మెంబర్‌గా గిడుగు రుద్రరాజును నియమించడం అభినందనీయమని రేపల్లె కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేశన రామ కోటేశ్వరరావు తెలిపారు. చెరుకుపల్లిలో బుధవారం విలేకరుల సమావేశం ఆయన మాటట్లాడుతూ షర్మిల రాక పార్టీకి ఎంతో ఉపయోగకరమన్నారు. ఆమె రాకను స్వాగతిస్తూ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి సాయి శక్తుల కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు శక్తివంచన లేకుండా సైనికుల్లా పాటుపడుతామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ శ్రేణులు అందర్నీ కూడగట్టుకుని రానున్న సార్వత్రిక ఎన్నికలలో పోటీకి సిద్ధపడుతున్నట్లు ఆయన అన్నారు. షర్మిల. జేడీ శీలం లాంటి నాయకుల నాయకత్వంలో పార్టీ నూతన ఉత్తేజంతో పూర్వ వైభవం సంతరించుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతిబోయిన సాంబశివరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మండే సురేష్, కాంగ్రెస్ నాయకులు పెరికల మురళి, పడమటి యుగంధర్ , పరిస తిరుమల రావు, ప్రముఖ న్యాయవాది కేసన జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సామాజిక సమతా సంకల్పం మారథాన్

విశాలాంధ్ర - బాపట్ల : సామాజిక సమతా సంకల్పం మారథాన్, మానవహారం కార్యక్రమం బాపట్లలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాల నిర్వహణపై కమిటీలోని జిల్లాస్థాయి అధికారులతో బుధవారం ఆయన తన చాంబర్లో సమీక్షించారు. తదుపరి ఆర్డీవోలు, మండల తహసిల్దార్లు, ఎంపీడీవోలతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణలో భాగంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఈనెల 18న గురువారం ఉదయం 9 గంటలకు బాపట్లలోని మున్సిపల్ హై స్కూల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించాలన్నారు. తదుపరి సూర్యలంక రోడ్డులోని అగ్రికల్చరల్ కళాశాల ఆడిటోరియంలో ఉదయం 11 గంటలకు వేడుకలు జరుగుతాయన్నారు. జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమాలలో ప్రజలు విరివిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమాలలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలన్నారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొనేందుకు గ్రామ సచివాలయాల ద్వారా వేల సంఖ్యలో ప్రజలు తమ పేర్లు నమోదు చేసుకున్నారని ఆయన తెలిపారు. ముందస్తుగా పేర్లు నమోదు చేసుకున్న వారంతా సురక్షితంగా విజయవాడ వెళ్లడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని జె.రాజదిబోరా, డీఈవో రామారావు, డిఆర్‌డిఎ పీడీ సిహెచ్ కృష్ణ, వైద్య ఆరోగ్యశాఖ అధికారిని విజయమ్మ, మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఓవర్‌హెడ్ ట్యాంకుకు శంకుస్థాపన

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం జెజెఎం మిషన్ కింద సుమారు 40,000 లీటర్లు సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్ సుమారు 31 లక్షలు నిధులతో ప్రతి ఇంటికి సురక్ష మంచి నీరు అందించడానికి కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూధన్ యాదవ్ సహకారంతో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, పాలుగుళ్ళ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ ఓవర్ హెడ్ ట్యాంక్‌కు పెద్దిరెడ్డి లక్ష్మి నారాయణరెడ్డి సతీమణి తిరుపతమ్మలు స్థలాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెఈ రమేష్ కాంట్రాక్టర్ బోయల్లా తిరుపతిరెడ్డి, ముత్యాల తిరుమలయ్య, పాలుగుళ్ల వెంకటరెడ్డి, భూమిరెడ్డి రామిరెడ్డి, ముత్యాల రవిచంద్రరెడ్డి, పాలుగుల్ల నాగేశ్వర్‌రెడ్డి, నెలటూరి రమణారెడ్డి, పాలుగుల్ల శ్రీనివాస్‌రెడ్డి, గంట కొండారెడ్డి, సమ్మన రమేష్, పత్తేరపు శివరామకృష్ణ, గంట అశోక్‌రెడ్డి, దేవతి సురేంద్ర, గేనిక గురుబ్రహ్మం మరియు గ్రామ ప్రజలు పాలుకొన్నారు.

రేపటి నుంచి కులగణన సర్వే: కలెక్టర్ రంజిత్‌బాషా

విశాలాంధ్ర - బాపట్ల : కుల గణన సర్వే కార్యక్రమం ఈనెల 19 నుంచి 29వ తేదీ వరకు సాగుతుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తో కలిసి జిల్లా కలెక్టర్ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణపై జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో బుధవారం ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.కుల గణన సర్వే జిల్లాలో సమర్థంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏదేని కారణాలచేత మిగిలిపోయిన కుటుంబాల సర్వే ఫిబ్రవరి రెండో తేదీ వరకు సాగుతుందన్నారు. అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ ప్రక్రియలో జాప్యం ఉండరాదని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలందరికీ మేలు జరిగే ఈ కార్యక్రమాన్ని విస్మరించరాదన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం జిల్లాలో జయప్రదం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు క్రీడా పోటీలు అన్ని మండలాలలో వేడుకగా నిర్వహించాలన్నారు. సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాలు పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు పేర్లు నమోదు చేసుకున్న వారిని సమీకరించి విజయవాడ సురక్షితంగా పంపే ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా, డివిజన్, అధికారులు పాల్గొన్నారు.

గంగవరంలో ట్రాక్టర్స్ రివర్స్ రైడింగ్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-తాళ్లూరు : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మండలంలోని తూర్పు గంగవరం టీడీపీ ఆధ్వర్యంలో గ్రామంలోని బొద్దికూరపాడు వైపు వెళ్లే రోడ్డు మార్గంలో బుధవారం ట్రాక్టర్ రివర్స్ రైడింగ్ పోటీలు ఏర్పాటు చేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ కార్యదర్శి వల్లభనేని సుబ్బయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ట్రాక్టర్ రివర్స్ రైడింగ్ పోటీలను దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యలు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుండి 39 మంది పోటీలకు నిలువగా కమిటీ నిర్ణయించిన నిబంధన ప్రకారం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో దోసకాయలపాడు గ్రామానికి చెందిన ఎంద్రపల్లి కృష్ణారెడ్డి ప్రథమ స్థానం, , శివరామపురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి సుబ్బారెడ్డి ద్వితీయ స్థానం, తాళ్లూరుకు చెందిన ఎడమ కంటి రామిరెడ్డి తృతీయ స్థానం సాధించి బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ మాజీ అధ్యక్షులు ఎస్ కొండారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు ఓబుల రెడ్డి, దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎస్కే మీరా మొహిద్దిన్, తూర్పు గంగవరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిశెట్టి రామలక్ష్మయ్య, గ్రామ టి డి పి నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కెఎస్ రాయల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత మధుమహి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సంక్రాంతి పండుగ సందర్భంగా కెస్ రాయల్, ఎస్వి ప్రసాద్ జ్ఞాపకార్థం తాలూకా స్థాయిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రథమ విజేతగా మధుమహి టీమ్ గెలుచుకొని రూ.50 వేల ప్రైజ్‌మనీని సొంతం చేసుకుంది. బుధ వారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో రన్నర్స్‌గా సీఎస్‌పురం హోమ్‌టీమ్ రూ.30 వేలు కైవసం చేసుకుంది. మూడవ విజేతగా సీఎస్‌పురం వేణుగడ్డ రూ.20 వేలు, నాల్గవ విజేతగా గల్లిబాయ్స్ టీమ్ విజేతగా నిలిచి రూ.10 వేలు సొంతం చేసుకున్నారు. బుధవారం క్రికెట్ ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతుల కార్యక్రమం స్థానిక జడ్‌పిహెచ్ స్కూల్ ఆవరణంలో జరిగింది. క్రికెట్‌లో మొదటి బహుమతి స్పాన్సర్ కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు రూ.50,116, రెండవ బహుమతి స్పాన్సర్ జడ్పీటీసీ మేకల శ్రీనివాస యాదవ్ రూ.30 వేలు, మూడవ బహుమతి స్పాన్సర్ ముత్యాల భారతి నారాయణరెడ్డి, నాల్గవ బహుమతి స్పాన్సర్ మన్నెపల్లి శ్రీనివాసులు రూ.10, షీల్డ్ దాత సంగిశెట్టి శ్రీనివాసులు, మ్యాన్ ఆఫ్‌ద సిరీస్ బొబ్బూరి శ్రీనివాసులు జ్ఞాపకార్థంగా అందచేశారు. స్థానిక జడ్పీటీసీ మేకల శ్రీనివాస యాదవ్, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, సీఎస్‌పురం సర్పంచి శ్రీరాం పద్మావతి, వైసీపీ నాయకులు ముత్యాల నారాయణరెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, సీహెచ్ సుధాకర్‌రెడ్డి, మన్నేపల్లి సురేష్, టీడీపీ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, పాలకొల్లు వెంకటరెడ్డి, బొబ్బూరి రమేష్ పాల్గొన్నారు.

19న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని విజయవాడ స్వరాజ్ మైదానంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఈ నెల 19న ఆవిష్కరిస్తున్న సందర్భంగా ఒంగోలు మండల విద్యాధికారి కిషోర్ బాబు సమర్పకుడిగా అంబేద్కర్పై రూపొందించిన 'భారత రత్నమా జాతికి దీపమా' ప్రత్యేక గీతాన్ని ఈ నెల 18వ తేదీ ఉదయం అంబేద్కర్ భవన్ జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వి.ఎస్.సుబ్బారావు ఆధ్వర్యంలో రూపొందించిన గీతాన్ని కలెక్టర్ బుధవారం ప్రకాశం భవనంలోని తన ఛాంబరులో ఆసాంతం విని అభినందించారు. దీనికి తొలిపలుకులు అందించారు. ప్రముఖ రచయిత్రి జ్యోతిర్మయి రచించిన ఈ గీతాన్ని జిల్లాకు చెందిన గాయకుడు నూకతోటి శరత్బాబు ఆలపించారు. మ్యూజీషియన్ ఖాసీం దీనికి సంగీతం అందించారు.

ఘనంగా తిరుమలనాథ స్వామి మహోత్సవం

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని కోనపల్లి పంచాయతీలోని సింగసానిపల్లి గ్రామంలో శ్రీ తిరుమలనాథ స్వామి వారి ఊరేగింపు మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. కోనపల్లి నుండి ఊరేగింపుగా బయలుదేరి సింగసానిపల్లికి చేరుకున్న మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన అశోక్ రెడ్డిని గ్రామస్తులు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు, అక్కపల్లి సర్పంచ్ సోరెడ్డి మోహన్ రెడ్డి, గలిజెరుగుళ్ల సర్పంచ్ చింతా దేవభూషణం, స్థానిక టీడీపీ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.